# ఆదిలాబాద్ వార్త



ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్, నిర్మల్,

మంగళవారం 06, జూన్ 2023 | 8 పేజీలు


తెలంగాణ రాష్ట్రం విద్యుత్ రంగంలో

## గుణాత్మక మార్పు సాధించింది



2 లో..

-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
-ఘనంగా విద్యుత్ దినోత్సవ వేడుకలు

*ఆదిలాబాద్, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత విద్యుత్ రంగంలో గుణాత్మక మార్పు సాధించి, కరెంట్ కోతల దుస్థితి నుంచి వెలుగు జిలుగుల రాష్ట్రంగా ప్రకాశిస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పీఎస్ అన్నారు.

దశాబ్ది ఉత్సవాల్లో హరితోత్సవం..

2 లో..

## ప్రతిష్ఠాత్మకం

- ఈనెల 19న రాష్ట్రమంతటా ఘనంగా నిర్వహించాలి
- సచివాలయంలో హరితోత్సవం పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి



*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాల్లో భాగంగా ఈనెల 19న ప్రత్యేక హరితోత్సవం నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి వెల్లడించారు. సచివాలయంలో హరితోత్సవం పోస్టర్‌ను మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అధికారులతో కలిసి ఆవిష్కరించారు. గత తొమ్మిదేళ్లుగా హరితహారంలో భాగంగా అమలు చేస్తున్న ప్రత్యేక కార్యక్రమాలు, విజయాలను వివరించే రెండు పోస్టర్లను అటవీశాఖ తయారు చేసింది. పెద్ద ఎత్తున కోట్లాది మొక్కలు నాటడం, రహదారి వనాలు, పల్లె ప్రకృతి వనాలు, అర్బన్ పార్కుల ఏర్పాటు, అటవీ పునుద్దరణలో భాగంగా అడవుల లోపల చేపట్టిన కార్యక్రమాలను పోస్టర్లలో పొందుపర్చారు.



వివరాలు 2 లో..

తెలంగాణ రాష్ట్రంలో వేగవంతమైన....

## అభివృద్ధి

జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

*మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త*

తెలంగాణా ఆవిర్భావం తరువాత రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలలో వేగవంతమైన అభివృద్ధి సాధించుకున్నామని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలో విద్యుత్ దినోత్సవం, సింగరేణి దినోత్సవంలో భాగంగా జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలోని ఎస్.పి.ఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన విద్యుత్ దినోత్సవం, నస్పూర్ మండలంలోని శ్రీరాంపూర్‌లో గల ప్రగతి మైదానంలో సింగరేణి సంబురాలలో మంచిర్యాల శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు, సింగరేణి శ్రీరాంపూర్ ఏరియా జియంతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 10వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా ఈ నెల 2 నుండి 22వ తేదీ వరకు 21 రోజుల పాటు ప్రభుత్వం నిర్వహించ తలపెట్టిన తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలను అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసి ప్రజల భాగ స్వామ్య ంతో ఘనంగా నిర్వ హించాలని తెలిపారు



వివరాలు 2 లో..

ప్రారంభానికి ముస్తాబవుతున్న సమీకృత...

## కలెక్టరేట్ భవనం

-ప్రభుత్వ విప్ చెన్నూర్ శాసనసభ్యులు బాల్క సుమన్

*మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త*

జిల్లాలోని నస్పూర్‌లో సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల (కలెక్టరేట్) భవనం ఈ నెల 9న రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనలో భాగంగా ప్రారంభించనున్న నేపథ్యంలో అన్ని హంగులతో ముస్తాబు అవుతుందని ప్రభుత్వ విప్, చెన్నూర్ శాసనసభ్యులు బాల్క సుమన్ అన్నారు.

పోలీసులు ప్రజల పట్ల స్నేహ్నాభావంతో...

2వ పేజీలో...

## మెలగాలి

జిల్లా ఎస్పీ సి.హెచ్.ప్రవీణ్ కుమార్



ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న జిల్లా ఎస్పీ ప్రవీణ్ కుమార్


*నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :*

పోలీసులు ప్రజల పట్ల స్నేహభావంతో మెలగాలని జిల్లా ఎస్పీ సి.హెచ్.ప్రవీణ్ కుమార్ అన్నారు. సోమవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ ప్రజల నుంచి ఆర్జీలను స్వీకరించారు. ఈ సందర్బంగా వారిని ఎస్పీ ఆప్యాయంగా పలకరించి, వారి సమస్యలను ఓపిగ్గా విని, సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్‌ద్వారా మాట్లాడి ఆదేశించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ నాణ్యమైన పోలీసు వ్యవస్థను ప్రజలకు అందించి, పోలీసుల గౌరవం మరింత పెంచేవిధంగా కృషిచేయాలని సూచించారు.

## సురక్ష దినోత్సవ ర్యాలీ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ

*ఆదిలాబాద్, ప్రభాతవార్త:*

ఈనెల 6న ఉదయం 9గంటలకు ఆదిలాబాద్ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో నిర్వహించనున్న సురక్ష దినోత్సవ భారీ ర్యాలీ ఏర్పాట్లను జిల్లా ఎస్పీ పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంరక్షణలో, ప్రజలకు కల్పిస్తున్న వివిధ రకాల సేవలకు సంబంధించి 14 రకాల వర్టికల్స్ పై భారీ శకటాలతో, జిల్లాకు కేటాయించిన డయల్ హండ్రెడ్, పెట్రో కార్, షీ టీం వాహనాలతో పట్టణంలోని ప్రధాన కూడళ్లను అనుసరిస్తూ భారీ ర్యాలీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.



2 లో..

# తెలంగాణ రాష్ట్రంలో వేగవంతమైన అభివృద్ధి

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :**తెలంగాణా ఆవిర్భావం తరువాత రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలలో వేగవంతమైన అభివృద్ధి సాధించుకున్నామని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలో విద్యుత్ దినోత్సవం, సింగరేణి దినోత్సవంలో భాగంగా జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలోని ఎస్.పి.ఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన విద్యుత్ దినోత్సవం, నస్పూర్ మండలంలోని శ్రీరాంపూర్‌లో గల ప్రగతి మైదానంలో సింగరేణి సంబురాలలో మంచిర్యాల శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు, సింగరేణి శ్రీరాంపూర్ ఏరియా జియంతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 10వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా ఈ నెల 2 నుండి 22వ తేదీ వరకు 21 రోజుల పాటు ప్రభుత్వం నిర్వహించ తలపెట్టిన తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలను అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసి ప్రజల భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించాలని తెలిపారు. 2014 కంటే ముందు విద్యుత్ సరఫరాలో కోతలతో ప్రజలు, రైతులు



అనేక అవస్థలు ఎదుర్కొన్నారని, పంట సాగుకు నీరు అందించేందుకు విద్యుత్ కోసం రైతు ఎదురు చూసేవాడని, కాని రాష్ట్ర ఆవిర్భావం తర్వాత విద్యుత్ కోతలు లేని తెలంగాణ అభివృద్ధి చెందిందని, రైతులకు పంట సాగు కొరకు 24 గంటల పాటు అంతరాయం లేకుండా ఉచిత విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. పారిశ్రామిక రంగ అభివృద్ధి కోసం పరిశ్రమల స్థాపన, నిర్వహణ కొరకు నాణ్యమైన విద్యుత్తు అందించడం జరుగుతుందని తెలిపారు. నాయిబ్రహ్మణ, రజక కులవృత్తుల వారికి 250 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని తెలిపారు. సింగరేణి సంస్థలో సైతం విప్లవాత్మక మార్పులు తీసుకురావడం జరిగిందని, 2014-15 సంవత్సరంలో బొగ్గు ఉత్పత్తి 15.47 మాత్రమే ఉందని, ప్రస్తుతం 33 శాతం పెరుగుదల సాధించామని, బొగ్గు తరలింపులో సైతం 2023 సంవత్సరంలో 39 శాతం అభివృద్ధితో 66.69 సాధించడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం రాక ముందు 2013-14లో 11వేల 920 కోట్ల రూపాయలు ఉన్న ఉత్పత్తి ప్రస్తుతం 176 శాతం పెరుగుదలతో 32 వేల 978 కోట్ల రూపాయలు సాధిస్తున్నామని, 498 కోట్ల రూపాయలు ఉన్న సింగరేణి లాభాలు ప్రస్తుతం 421 శాతం పెరుగుదలతో 2వేల 180 కోట్ల రూపాయలకు పెరిగిందని తెలిపారు. రాష్ట్ర ఏర్పాటుకు ముందు నిలిపివేసిన కారుణ్య నియామకాల ప్రక్రియను తెలంగాణ ప్రభుత్వం తిరిగి ప్రారంభించిన ఎంతో మంది సింగరేణి బిడ్డలకు ఉద్యోగ అవకాశాం కల్పించడం జరిగిందని తెలిపారు. కార్మికులు ఇదే స్ఫూర్తితో సింగరేణి అభివృద్ధికి కృషి చేయాలని, ప్రభుత్వం ఈ నెల 22వ తేదీ వరకు నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా కళాకారులు ప్రదర్శించిన నృత్యం అందరిని అలరించాయి. అనంతరం ఏర్పాటు చేసిన సామూహిక భోజన కార్యక్రమంలో పాల్గొని అందరితో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట మున్సిపల్ చైర్పర్సన్ నల్మాస్ కాంతయ్య, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభానికి ముస్తాబవుతున్న సమీకృత కలెక్టరేట్ భవనం

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :** జిల్లాలోని నస్పూర్‌లో సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల(కలెక్టరేట్) భవనం ఈ నెల 9న రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనలో భాగంగా ప్రారంభించనున్న నేపథ్యంలో అన్ని హంగులతో ముస్తాబు అవుతుందని ప్రభుత్వ విప్, చెన్నూర్ శాసనసభ్యులు బాల్క సుమన్ అన్నారు. సోమవారం నస్పూర్‌లోని సమీకృత కలెక్టరేట్ భవనాన్ని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) బి.రాహుల్, డి.సి.పి సుధీర్ రామ్‌నాథ్ కేకన్, మంచిర్యాల, బెల్లంపల్లి నియోజకవర్గాల శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు, దుర్గం చిన్నయ్య, జిల్లా శాఖల అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ భవనంలో జిల్లా శాఖల కార్యాలయాలు, ప్రజలు వేచి ఉండే ప్రాంతాలు, భవన ఆవరణ, సమావేశ మందిరం, గార్డెనింగ్‌లను సందర్శించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమీకృత కలెక్టర్ ద్వారా ప్రభుత్వ సేవలన్ని వ్యయ ప్రయాసలు లేకుండా ప్రజలకు ఒకే చోట లభిస్తాయని, అన్ని జిల్లా శాఖల కార్యాలయాల సము దాయంలో ప్రజలకు సేవలు పనులు వేగంగా జరుగుతాయని తెలిపారు. ఈ నెల 9న రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో సమీకృత కలెక్టరేట్ ప్రారంభంతో పాటు జిల్లాలో పర్యటించనున్న ప్రాంతాలలో అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించాలని తెలిపారు. జిల్లా అధికారులు ప్రత్యేక విధులు కేటాయించడం జరిగిందని తెలిపారు వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దశాబ్ది ఉత్సవాల్లో హరితోత్సవం ప్రతిష్టాత్మకం

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

**మొదటి పేజి తరువాయి :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాల్లో భాగంగా ఈనెల 19న ప్రత్యేక హరితోత్సవం నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి వెల్లడించారు. సచివా లయంలో హరితోత్సవం పోస్టర్‌ను మంత్రి ఇంద్ర కరణ్‌రెడ్డి అధికారులతో కలిసి ఆవిష్క రించారు. గత తొమ్మిదేళ్లుగా హరిత హారంలో భాగంగా అమలు చేస్తున్న ప్రత్యేక కార్యక్రమాలు, విజయాలను వివరించే రెండు పోస్టర్లను అటవీశాఖ తయారు చేసింది. పెద్ద ఎత్తున కోట్లాది మొక్కలు నాటడం, రహదారి వనాలు, పల్లె ప్రకృతి వనాలు, అర్బన్ పార్కుల ఏర్పాటు, అటవీ పునుద్ధరణలో భాగంగా అడవుల లోపల చేపట్టిన కార్యక్రమాలను పోస్టర్లలో పొందుపర్చారు. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ప్రతీ గ్రామం పట్టణం ప్రభుత్వ కార్యాలయాల్లో హరితహారం విజయాలను ప్రదర్శించేందుకు అటవీశాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. జూన్ 19న హరితోత్సవం సందర్భంగానే తొమ్మిదో విడత హరితహారం ప్రారంభ మౌతుందని, మంత్రి తెలిపారు. తెలంగాణ ఏర్పాటు ఎంత ప్రత్యేకమో రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు అమలు చేస్తున్న పథకాలు అంతే విశిష్టతను కలిగి ఉన్నాయని మంత్రి అన్నారు. 33 శాతం పచ్చదనం సాధన కోసం అమలు చేస్తున్న తెలంగాణకు హరితహారం జాతీయస్థాయి ప్రశంసలు అందుకుంటోందని అన్నారు. ఈ పథకానికి దక్కుతున్న ప్రతీ అవార్డు, గుర్తింపులో ప్రతీ ఒక్కరి భాగస్వామ్యం ఉందని, ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పచ్చదనం పెంపుకు అందరూ పునరంకితం కావాలని మంత్రి పిలుపునిచ్చారు.

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్న జిల్లా ఎస్పి సురేష్‌కుమార్

రెబ్బెన, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర వతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం రెబ్బెన మండలం గోలేటిలోని భీమన్న స్టేడియంలో సింగరేణి సంబరాలు కార్యక్రమం అట్టహాసంగా సాగింది.



ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పి కె. సురేష్‌కుమార్ ఐపీఎస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం ద్వారా ఎంతో మందికి ఉపాధి అవకాశాలు లభించడం చాలా గొప్ప విషయం అన్నారు. సింగరేణి ద్వారా రాష్ట్రమంతట వెలుగులు విరచిమ్ముతూ, యాజమాన్యం కార్మికులకు ఉపాధి కల్పిస్తూ వారి జీవితాల్లో వెలుగు విరజిమ్మడం ఆనందదాయకమని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాతనే క ఆరుణ్య నియామకాల ద్వారా ప్రభుత్వం ఉద్యోగాలు కల్పించడం వల్ల ఎంతో మంది సింగరేణి కార్మికులకు వరంగా మారిందన్నారు. భూగర్భ బొగ్గ గనులు అంతరించిపోతున్న సమయంలో తెలంగాణ ప్రభుత్వ ఓపెన్ కాస్ట్ రూపంలో కార్మికులకు ఆదుకోవడానికి ఉపాధి కల్పించడం ద్వారా ఎంతో మంది జీవితాలు మెగురుపడ్డాయని అన్నారు.

## తెలంగాణ రాష్ట్రం విద్యుత్ రంగంలో
# గుణాత్మక మార్పు సాధించింది

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



**మొదటి పేజి తరువాయి :**తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత విద్యుత్ రంగంలో గుణాత్మక మార్పు సాధించి, కరెంట్ కోతల దుస్థితి నుంచి వెలుగు జిలుగుల రాష్ట్రంగా ప్రకాశిస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పీఎస్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవ వేడుకల్లో భాగంగా సోమవారం స్థానిక ఎస్టీయూ భవన్‌లో నిర్వహించిన విద్యుత్ దినోత్సవ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్ధన్, స్థానిక శాసన సభ్యులు జోగురామన్నలతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ముందుగా కలెక్టర్, ఎమ్మెల్యేలు కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. రాష్ట్ర అవతర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున విద్యుత్ విజయోత్సవాల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత వ్యవసాయ రంగానికి 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మనోహర్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, ఎంపీపీ గోవర్ధన్ పాల్గొన్నారు.

## సురక్ష దినోత్సవ ర్యాలీ ఏర్పాట్లను
# పరిశీలించిన జిల్లా ఎస్పీ

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



**మొదటి పేజి తరువాయి :**ఈనెల 6న ఉదయం 9గంటలకు ఆదిలాబాద్ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో నిర్వహించనున్న సురక్ష దినోత్సవ భారీ ర్యాలీ ఏర్పాట్లను జిల్లా ఎస్పీ పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంరక్షణలో, ప్రజలకు కల్పిస్తున్న వివిధ రకాల సేవలకు సంబంధించి 14 రకాల వర్టికల్స్ పై భారీ శకటాలతో, జిల్లాకు కేటాయించిన డయల్ హండ్రెడ్, పెట్రో కార్, షీ టీం వాహనాలతో పట్టణంలోని ప్రధాన కూడళ్లను అనుసరిస్తూ భారీ ర్యాలీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఉమేందర్, సీఐ కె. సత్యనారాయణ పాల్గొన్నారు.

## పోలీసులు ప్రజల పట్ల
# స్నేహభావంతో మెలగాలి


నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :



**మొదటి పేజి తరువాయి :** పోలీసులు ప్రజల పట్ల స్నేహ భావంతో మెలగాలని జిల్లా ఎస్పీ సి.హెచ్. ప్రవీణ్ కుమార్ అన్నారు. సోమవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ ప్రజల నుంచి ఆర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా వారిని ఎస్పీ ఆప్యాయంగా పలకరించి, వారి సమస్యలను ఓపిగ్గా విని, సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్‌ద్వారా మాట్లాడి ఆదేశించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ నాణ్యమైన పోలీసు వ్యవస్థను ప్రజలకు అందించి, పోలీసుల గౌరవం మరింత పెంచేవిధంగా కృషిచేయాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపట్ల కఠినంగా చట్టరీత్యా చర్యలుంటాయని అన్నారు. పోలీసుల సహాయం కావాలనుకునే వారు నిర్భయంగా పోలీస్‌స్టేషన్‌కు వచ్చి దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. అనుమానస్పద వ్యక్తులు కనబడినా, సంఘ వ్యతిరేక చర్యలు జరుగుతున్నాయని దృష్టికి వస్తే వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేయాలని లేదా జిల్లా వాట్సప్ నెంబర్ 8712659599 కు సమాచారం తెలియజేయాలని అన్నారు.

# కడ్తాల్ గ్రామంలో కన్నుల పండువగా భీమన్న జాతర

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**
నిర్మల్ జిల్లా సోన్ మండల కేంద్రంలోని కడ్తాల్ గ్రామంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో ముదిరాజుల ఆరాధ్యదైవం భీమన్నదేవుని జాతర కన్నుల పండువగా నిర్వహించారు. ఈ జాతర మహోత్సవానికి నిర్మల్ జిల్లా ముదిరాజ్ మహాసభ యువత విభాగం అధ్యక్షులు పాతరర్ల హరీష్ ముదిరాజ్, జిల్లా యువత విభాగం గౌరవ అధ్యక్షులు బర్మ చిన్నయ్య ముదిరాజ్‌లు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడ్తాల్ గ్రామంలో ప్రతీ సంవత్సరం భీమన్న పండుగను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని, గ్రామస్థులంతా కలిసి భీమన్న గజాలతో గ్రామంలో ఊరేగింపుగా తీసుకువెళ్తూ, దారిపొడవునా ప్రజలు మంగళహారతులతో స్వాగతం పలికారు. భాజాభజంత్రీలు, డప్పు చప్పుళ్లు, తప్పెట్లతో గ్రామంలో ఊరేగింపు నిర్వహించడంతో గ్రామమంతా సందడి నెలకొంది. భీమన్న దేవుని గజాలను పవిత్ర గోదావరి నదికి గంగాస్నానానికి సాగనంపారు. తదనంతరం తిరిగి భీమన్న దేవాయలంలో భీమన్న గజాలను ప్రతిష్టించడం జరుగడంతో అదేరోజు భీమన్న పండును నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి కడ్తాల్ గ్రామస్థులే కాకుండా జిల్లాలోని పలు గ్రామాల నుంచి ముదిరాజ్ సోదరులు తరలివచ్చి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమలో ఆలయ పూజారి పుట్టకొక్కుల



ప్రశాంత్ ముదిరాజ్, ముదిరాజ్‌లు చిల్ల ఎర్రన్న, చిల్ల గంగన్న, గుర్రం గంగన్న, సంఘం నాయకులు, డైరెక్టర్ బర్మదాస్, గుర్రం పెద్ద పోసులు, యువత నాయకులు బర్మ శ్రీకాంత్, యువత నాయకులు చింతల ప్రవీణ్, గుర్రం లింగన్న, గుర్రం రాము, చిల్ల గంగన్న, చిల్ల రాజన్న, బర్మ గంగన్న, ముదిరాజ్‌లు, సంఘ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**
నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ కందూరి శంకర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే తెలుగు అకాడమి పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విద్యార్థులకు తెలుగు అకాడమి పుస్తకాలను క్షుణ్ణంగా చదివినట్లయితే ఎంసెట్, నీట్, ఇతర పోటీ పరీక్షలలో మంచి ర్యాంకులు సాధించడానికి అవకాశం ఉంటుందని, కావున విద్యార్థులు అకాడమి క్యాలెండర్ ప్రారంభం నుంచే పుస్తకాలను చదువుతూ సొంతంగా స్టడీ మెటీరియల్ తయారు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**
మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టం గ్రామీణ ప్రాంతాలలో నివసించే పేదలకు ఆర్థికంగా, వెన్నుదన్నుగా నిలస్తుందని, ఉపాధిహామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత మహేశ్వర్‌రెడ్డి అన్నారు. సోన్ మండలం సిద్దిలకుంట, నిర్మల్ రూరల్ మండలం కౌట్ల(కె), న్యూ ముజిగి గ్రామాల్లో సోమవారం ఉపాధిహామీ పథకం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నివసించే వ్యవసాయ ఆధారిత కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం ఏడాదికి వంద రోజులు పాటు పని కల్పిస్తుందని అన్నారు. ఇందులో సర్పంచ్ మహిపాల్‌రెడ్డి, నాయకులు అంజుకుమార్‌రఎడ్డి, అలివేలు మంగ, తదితరులు ఉన్నారు.

## ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలి

### - ఎంపివో అజీజ్‌ఖాన్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**
గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలని ఎంపివో అజీజ్ ఖాన్ సూచించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండలంలోని కాల్వ తాండ గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ గురించి అవగాహన కల్పించారు. పర్యావరణాన్ని పరిరక్షిస్తేనే ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని, సరైన సమయంలో వర్షాలు కురుస్తాయని, పంటలు సమృద్ధిగా పండుతాయని గ్రామస్థులకఉ ఎంపివో సూచించారు. మానవుల ఆరోగ్యం, పర్యావరణంపై ఆధారపడి ఉందని, పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిది అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నలకు భరోసానిస్తూ బీజేపీ ఆద్వర్యంలో రాస్తారోకో



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**
ధాన్యం కొనుగోలు, తరలిపులో జాప్యంపై రైతన్నలకు భరోసానిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండల కేంద్రంతో జాతీయ రహదారిపై బీజేపీ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. దాదాపు రెండుగంటలు రోడ్డుపై బైఠాయించి బీజేపీ నాయకులు, రైతులు రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వరిధాన్యం కొనుగోలుచేసి ప్రభుత్వమే తరలింపు కొరకు లారీలు సమకూర్చుకోవాలని రోడ్డుపై బైఠాయించారు. అదనపు చార్జీలు వసూలు చేస్తున్నవారిపై చర్యలు తీసుకోవాలన్నారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై గంగాధర్, నాయకులకు, రైతులకు నచ్చజెప్పే ప్రయత్నం చేసినప్పటికి రైతులు, బీజేపీ కార్యకర్తలు వినకపోవడంతో డిఎస్ఓతో ఫోన్‌లో రైతులతో మాట్లడించారు. రైతులు తమ సమస్యలను వివరించగా డిఎస్ఓ వెంటనే పరిష్కరిస్తామని, వారం రోజుల్లో పూర్తి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని హామీనిచ్చారు. అనంతరం రైతులు రాస్తారోకోను విరమించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పీసరి శైలేశ్వర్, సర్పంచ్‌ల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సంగం వీరేష్ కుమార్, జిల్లా నాయకులు డి.ముత్యంరెడ్డి, దళిత మోర్చా ఉపాధ్యక్షుడు రాజు,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు చక్రధర్, మండల ప్రధాన కార్యదర్శి ముత్యం, బీజేవైఎం జిల్లా కార్యదర్శి గోపు రాకేష్, నాయకులు ఉమాశంకర్, రమేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలుగా రెంజర్ల సుజాత



**ఖానాపూర్, ప్రభాతవార్త :**
బీఆర్ఎస్ పార్టీ పెంబి మండల మహిళా అధ్యక్షురాలుగా మందపెల్లి గ్రామానికి చెందిన రెంజర్ల సుజాత నియామకం అయ్యారు. ఎమ్మెల్యే రేఖా శ్యామ్ నాయక్ ఆదేశాల మేరకు నియమించినట్లు మండల అధ్యక్షులు నల్ల నరేంధర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల నాయకులు ఎన్నికైన సుజాతను శాలువతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి గంగారెడ్డి, ఎంపిటిసి రామారావు, ఇటిక్యాల సర్పంచ్ మహేంధర్, మాజీ ఎంపిటిసి ఆరె రాజేందర్, కో ఆప్షన్ మెంబర్ మతిన్, ఇస్మాయిల్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ వార్త

## 22 ఏళ్ల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**
నిర్మల్ జిల్లా కేంద్రంలోని జుమ్మెరాత్ పేట్ ప్రభుత్వ పాఠశాలలో 2000-2001 సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు 22 ఏళ్ల తర్వాత కలుసుకున్నారు. వారంతా ఒక్కచోట చేరి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. తమకు విద్యాబుద్దులు నేర్పిన గురువులను ఒకే వేదికపైకి ఆహ్వానించారు. పట్టణంలోని మయూరి ఇన్‌లో జుమ్మెరాత్ పేట్ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఎక్కెడెక్కడో ఉన్న తమ స్నేహితులను ఒకే దగ్గరికి చేర్చి తమ జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్దులు నేర్పిన గురువులచే మొదటగా జ్యోతిప్రజ్వలన చేయించి సరస్వతీమాత చిత్రపటానికి పూజలు చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పూర్వ ఉపాధ్యాయులు వెంకటాచారి మాట్లాడుతూ గురు శిష్యుల మధ్య ఉన్న గొప్ప సంబంధాన్ని తెలియజేశారు. గురుశిష్యుల మధ్య ఉన్న వ్యక్తిత్వం వికాసాన్ని పెంపొందింపచేసి అందరిని ఆలోచింపచేశారు. అలాగే కట్ట నాగాచారి మాట్లాడుతూ గురు శిష్యుల మధ్య చాలా దగ్గరి సంబంధం ఉంటుందని, దానిని ఎటువంటి దానితో పోల్చలేమన్నారు. స్వామి వివేకానంద అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ఉపాధ్యాయులు జనార్ధన్ మాట్లాడుతూ గురుశిష్యుల మధ్య సంబంధం అంటే తల్లి తండ్రికంటే గొప్ప సంబంధం అని అన్నారు. గురువులతో పాటు తమ తల్లితండ్రులను ఎన్నటికి మరిచిపోవద్దని సూచించారు. అనంతరం దేవరావు మాట్లాడుతూ గురుశిష్యుల మధ్య సంబంధం అనేది మాటల్లో చెప్పలేనిదని, గురువుకు కష్టమొస్తే శిష్యుడు తీర్చాలని, శిష్యుడికి కష్టమొస్తే ఉపాధ్యాయులు తీర్చాలని అన్నారు. పూర్వ విద్యార్థులు ఎవరైనా సరే తమలో ఎవరికైనా కష్టమొస్తే తమవంతు సహాయంగా ముందుకు వస్తామన్నారు. అలాగే మీరు కూడా మీ మీ మిత్రులకు కష్టమొస్తే ఆదుకోవాల్సిన బాధ్యత మీ అందరిపై ఉందన్నారు. అంతకుముందు పూర్వ ఉపాధ్యాయులను విద్యార్థులు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు రవి కుమార్, రాజయ్య, శివ లింగయ్య, పిఈటి మనోహర్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా విద్యుత్ విజయోత్సవ కార్యక్రమం

**ఖానాపూర్, ప్రభాతవార్త :**
ఖానాపూర్‌లోని జేకె ఫంక్షన్‌హాల్‌లో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం రోజున తెలంగాణ విద్యుత్ విజయోత్సవ కార్యక్రమాన్ని విద్యుత్ అధికారులు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖాశ్యాంనాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేఖానాయక్ మాట్లాడుతూ ఆంధ్ర పాలనలో తెలంగాణ పల్లెలు కరెంటు కష్టాలతో తల్లడిల్లే వారిని కానీ నేడు స్వరాష్ట్ర సాధన తర్వాత రాష్ట్రంలో నూతన పవర్‌ప్లాంట్‌లు, విద్యుత్ ఆధునిక కేంద్రాలు ఏర్పాటుచేసుకుని 24 గంటల కరెంటు మన పల్లెలకు మన ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన తర్వాత రాష్ట్ర పల్లెల్లో విద్యుత్ దీపాలు ప్రకాశిస్తున్నాయని అన్నారు. ఎండాకాలంలో కూడా పచ్చని పంటపొలాలు కనబడుతున్నాయని, అంటే కారణం మన ప్రభుత్వం అందించే 24 గంటల కరెంటు వలనే అని అన్నారు. ఎటుచూసినా పచ్చని పొలాలు, నిండుకుండలా నీటి కాలువలు, చెరువులతో రాష్ట్రం అభివృద్ధితో కలకలలాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇద్యుత్ అధికారులు, విద్యుత్ వినియోగదారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్లాస్టిక్ వినియోగం మాని పర్యావరణానికి తోడ్పడాలి

**-బజార్‌కు బట్ట సంచులతోనే వెళ్లాలి**
**-పర్యావరణవేత్త గుండెటి యోగేశ్వర్**

మంచిర్యాల, ప్రభాతవార్త

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని హైటెక్ సిటీ కాలనీలో పర్యావణవేత్త గుండేటి యోగేశ్వర్ పలువురు పర్యావరణ ప్రేమికులతో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బట్ట కాగితం, ఉన్ని, జనపనార



సంచులు, స్టీల్ పాత్రలు ప్రదర్శించారు. ప్లాస్టిక్ భూతం బొమ్మను వీదుల్లో తిప్పుతూ ప్లాస్టిక్ భూతాన్ని తరిమేసి పర్యావణం కాపాడాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా యెగేశ్వర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం ఐక్య రాజ్య సమితి "బీట్ ప్లాస్టిక్" ప్లాస్టిక్ పిషేదిద్దాం అనే సందేశంతో ప్రపంచ వ్యాప్తంగా అవగాహన కలిగిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా సమాజాన్ని చైతన్యం చేసేందుకు అవగాహన కలిగి స్తున్నట్లు తెలిపారు. జీవజాతుల మనుగడుకు తాౖవ్ర విఘాత కలిగిస్తున్న సింగిల్ యూస్ ప్లాస్టిక్ వలన కలిగే పలు నష్టాల గురించి తెలిపారు. ప్లాస్టిక్ వ్యర్థాలను మూగజీవాలు తిని మృత్యువాతన పడుతు న్నాయని, కాల్చి వెలువడే విష వాయువులతో ఓజోన్ పొరకు నష్టం కలిగి తద్వారా అనేక క్యాన్సర్ వ్యాధులు కారణం అవు తుందన్నారు. నేలలో పడేస్తే భూగర్బ జలాలకు అడ్డుపడుతుంది. రోడ్లపై వేస్తే నాళ్ళల్లో చిక్కుకొని దోమల ద్వారా విషజ్వరాలు వస్తాయని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వినియోగం వివిధ కర్మకారాలు, అధిక శిలాజి ఇంధనం వినియోగం వలన అధిక స్థాయిలో కార్బన్ ఉద్గారాలు, గ్రాన్



హౌస్ వాయువులు ఏర్పడి భూతాపం ఇప్పటికే సుమారు 1.5 అధిక డిగ్రీల వరకు చేరిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ఇలాగే కొనసాగితే సమీప భవి ష్యత్తులో ఈ భూగోళంపై ప్రాణకోటి మనుగడ కష్టతర మవు తుంద న్నారు. అందుకే ప్లాస్టిక్ సంచులు మానేసి బజార్‌కి వెళ్లే ప్రతిసారి బట్టసంచితోనే వెళ్లాలని మనతోపాటు ఇరుగుపొరుగు వారిలో చైతన్యం కలిగించాలని, పుట్టిన రోజుతో పాటు వివిధ సందర్భాల్లో మొక్కలు నాటి సంరక్షించాలని మొక్కలను కానుకలుగా ఇవ్వాలని ప్రతి పౌరుడు పర్యావరణ మిత్రులుగా మారాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మడపు రాంప్రకాష్, పర్యావరణ ప్రేమికులు, వెన్నంపల్లి రవీందర్, దుర్గం రాజేశం గౌడ్, గజెల్లి వెంకటయ్య, కట్ల భాగ్యలక్ష్మీ, వేముల సత్యనారాయణ, సుశీల, రాజేశ్వరి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# కారుణ్య నియమాకాలతో ఉద్యోగుల కుటుంబాల్లో వెలుగులు నింపిన కేసిఆర్

**-పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత**
**-అంగరంగ వైభవంగా సింగరేణి సంబురాలు**
**-పెద్ద సంఖ్యలో హాజరైన ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు**

నస్పూర్, ప్రభాతవార్త

తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీరాంపూర్‌లోని ప్రగతి



మైదానంలో సింగరేణి సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు సింగరేణి ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ కారుణ్య నియామకాలతో సింగరేణి ఉద్యోగుల కుటుంబాల్లో వెలుగులు నింపారని పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత అన్నారు. మంగళవారం శ్రీరాంపూర్‌లో ప్రగతి మైదానంలో నిర్వహించిన సింగరేణి సంబురాలను ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ అనంతరం సింగరేణి సంస్థ అద్భుత ప్రగతి సాధించిందని అన్నారు. దేశానికి వెలుగులు పంచుతున్న సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తి, అమ్మకాలు ,లాభాల్లో అగ్రగామిగా ఉందన్నారు. సింగరేణి సంస్థ ఉద్యోగాఉల సంక్షేమానికి అధిక ప్రాధాన్యమిస్తుందని, దేశంలో ఎక్కడా లేని విధంగా సింగరేణి సంస్థ కార్మికులకు లాభాల్లో 30 శాతం వాటా చెల్లిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సింగరేణి పై కక్షపూరితంగా వ్యవహరిస్తుందని, సింగరేణి పరిధిలోని నాలుగు బొగ్గు బ్లాకులకు సింగరేణిరే కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**ఉద్యోగుల సంక్షేమంలో దేశంలోనే నెంబర్ వన్**
**-9ఏళ్లలో అద్భుత ప్రగతి**
**-సింగరేణి డైరెక్టర్(ఫైనాన్స్,పా)ఎన్.బలరాం**

తెలంగాణ రాష్ట్ర అవతరణ అనంతరం 9ఏళ్లలో సింగరేణి సంస్థ అద్భుత ప్రగతి సాధించి ముందుకు సాగుతుందని సింగరేణి డైరెక్టర్(ఫైనాన్స్,పా)ఎన్.బలరాం అన్నారు. రాష్ట్ర పురపాలక ఐటీ శాఖ మంత్రి కేటిఆర్ చొరవతో



రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు, పరిశ్రమలు వస్తున్నాయని, హైదరాబాద్ విశ్వనగరంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. సింగరేణి గ్లోబల్ సంస్థగా ఎదగాలనే గొప్ప లక్ష్యంతో సిఎం కేసిఆర్ ఉన్నారన్నారు. 2018లో ప్రగతి మైదానంలో కేసిఆర్ సింగరేణి ఉద్యోగులుకు హామీలను నెరవేరుస్తున్నారని తెలిపారు. జైపూర్‌లో నిర్మించిన థర్మల్ విద్యుత్ కేంద్రం మంచి పనితీరుతో దేశంలోనే నెంబర్ వన్ స్థానం నిలిచిందని తెలిపారు. సోలార్ ప్లాంట్ల ఏర్పాటు ఇతర రాష్ట్రాలకు విస్తరణ, 16 రాష్ట్రాలలోని పరిశ్రమలకు బొగ్గు రవాణ, రక్షణ, సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు, జాతీయ స్థాయిలో ఉత్తమ బహుమతులు, 9ఏళ్ల తెలంగాణ హరితహారంలో 5కోట్ల 71 లక్షల మొక్కలు నాటడం లాంటి అనేక కార్యక్రమాలతో ముందుకు సాగుతుందని తెలిపారు. అనంతరం



ఉత్తమ ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు చేతుల మీదుగా 72 మంది డిపెండెంట్లకు కారుణ్య నియామక పత్రాలు, 20 మంది ఉద్యోగులకు 10లక్షల గృహ రుణాలపై వడ్డీ రీఎంబర్స్‌మెంట్ చెక్కులను పంపిణీ చేశారు. వేడుకల్లో భాగంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదరశనలు వీక్షకులను అలరించాయి. ఈ కార్యక్రమంలో ఏరియా జనరల్ మేనేజర్ బి.సంజీవ రెడ్డి, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్యనిర్వహాక అధ్యక్షుడు కెంగర్ల మల్లయ్య, ఏరియా ఉపాధ్యక్షుడు సురేందర్ రెడ్డి, అధికారుల సంఘం ఏరియా అధ్యక్షుడు అబ్దుల్ ఖదీర్, నస్పూర్ మున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్, వైస్ చైర్మన్ తోట శ్రీనివాస్, ఏఐటియూసి ఉపప్రధాన కార్యదర్శి బాజీ సైదా, ఐఎన్టీ యూసి ఏరియా ఉపా ధ్యక్షుడు జెట్టి శంకర్ రావు, హెచ్ ఎంస్ ఏరియా ఉపాధ్యక్షుడు తిప్పారపు సారయ్య, బిఎంఎస్ వర్కి ంగ్ ప్రెసిడెంట్ పేరం రమేషన, సిఐటియూ బ్రాంచ్ సెక్రటరీ గోదారి భాగ్యరాజు, ఏజెంట్లు, అన్ని గనుల మేనేజర్లు, విభాగాల అధిపతులు, సింగరేణి అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# ఈ(బ్యాటరీ) వాహనాలతో పర్యావరణ పరిరక్షణ

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :

పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరూ ఈ (బ్యాటరీ) వాహానాలను ఉపయోగించాలని కలెక్టర్ వరుణ్‌రెడ్డి సూచించారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని దివ్యాగార్డెన్‌లో సోమవారం నిర్వహించిన స్త్రీనిధి సహాయం కింద సబ్సీడీ వాహానాలను అర్హులకు



అందజేశారు. ప్రజలు ఈ వాహనాలు ఉపయోగించడం వల్ల పర్యావరణాన్ని కాపాడిన వార వుతామని అన్నారు. ఇంధనం ఖర్చు తక్కువ, డబ్బులు పొదుపు చేసు కునేం దుకు వీలుంటుందని అన్నారు.

# మంచిర్యాల వార్త

## ఒడిశా రైలు ప్రమాదం అత్యంత బాధకరం

**-క్షతగాత్రులకు మైరుగైన వైద్య సేవలు అందించాలి**
**-మృతుల కుటుంబాలను ఆదుకోవాలి**
**-ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి సంఘం నాయకులు దుర్గం మల్లేష్**

వేమనపల్లి, ప్రభాతవార్త



ఒడిశా రాష్ట్రంలో జరిగిన రైలు ప్రమాదం అత్యంత బాధాకరమని ఓయూ జెఏసి నాయకులు దుర్గం మల్లేష్ ఆదివారం ఒక ప్రకటనలో దిగ్ర్బాంతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైత్వే చరిత్రలోనే ఇంతటి ఘోర ప్రమాదం ఎప్పుడు చూడలేదన్నారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన వారి సంఖ్య సుమారుగా 300 చేరగా..900 మంది వరకు తీవ్రంగా గాయపడ్డారని సమాచారం తెలుస్తుంద న్నారు. కేంద్ర ప్రభుత్వం మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి 20లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, తీవ్రంగా గాయపడిన వారికి రూ.5లక్షలు, ఇవ్వాలని డిమాండ్ చేశారు. అన్ని విభాగాల బృందాలు సహాయక చర్యల్లో నిమగ్నమై ఎక్కడ ఉత్తమ సౌకర్యాలు ఉంటే అక్కడ ఆరోగ్య చికిత్స అందించాలన్నారు. ప్రత్యేక కమిటీ వేసి ప్రమాదంపై సమగ్ర విచారణ చేయాలన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని రైత్వే శాఖను, కేంద్రప్రభుత్వన్ని కోరారు.

## మొక్కలు నాటడం ప్రతీ ఒక్కరి సామాజిక బాధ్యత

సారంగాపూర్, ప్రభాతవార్త :



ప్రతీ గ్రామంలో మొక్కలు నాటి అవి వృక్షాలు ఎదిగే వరకు సంరక్షించడం ప్రతీ ఒక్కరి సామాజిక బాధ్యత అని డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ శ్రీదేవి అన్నారు. సోమవారం జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అడెల్లి పోచమ్మ దేవాలయ పార్కులో హాజరై అటవీ అధికారులు గ్రామస్థులతో కలిసి మొక్కలు నాటారు. రాబోయే తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే మొక్కల పెంపకం చేపట్టాలని అన్నారు. ప్రతీ మొక్క వృక్షంగా ఎదిగే వరకు బాధ్యత గ్రామస్థులదే అని తెలిపారు. వారి సహకారంతో అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కౌట్ల(బి) బి.వెన్నెల, అడెల్లి పోచమ్మ ఆలయ సీనియర్ అసిస్టెంట్ రమణరావు, రాకేష్ రావు, తుమ్మ సాయన్న, సుమన్, ఆలయ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పలు బాధిత కుటుంబాలకు బీజేపీ నేత పరామర్శ

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :



నిర్మల్ మండలంలోని పలు గ్రామీణ బాధిత కుటుం బాలను బీజేపీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే ఏలేటి మహే శ్వర్‌రెడ్డి పరామ ర్శించారు. రూరల్ మండ లం లోని ఎల్లపెల్లి, సిద్దిల కుంట, ముజిగి గ్రామాల లోని బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఎప్పుడు వారికి అండగా ఉంటూ ఎలాంటి ఆపద కాలంలోనైనా తోడుగా నిలుస్తామని మహేశ్వర్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

# కాగజ్‌నగర్‌లో గుడ్డ సంచి వితరణ యంత్రం ప్రారంభం




**కాగజ్‌నగర్ , ప్రభాతవార్త :** కాగజ్‌నగర్ పట్టణంలోని మెయిన్ మార్కెట్, అంబేద్కర్ చౌరస్తాలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సిర్పూర్ పేపర్ మిల్లు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గుడ్డ సంచి వితరణ యంత్రం, క్లాత్ బ్యాగ్ వెండింగ్ మిషన్‌లను సోమవారం మున్సిపల్ కమీషన్ ఎస్. అంజయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ సంచుల స్థానంలో పర్యావరణ అనుకూల క్లాత్ బ్యాగ్‌లను అందించడానికి నగరంలో క్లాత్ బ్యాగ్ వెండింగ్ మెసిన్‌లను (ఏటిఎం) ఏర్పాటు చేయడానికి చొరవ తీసుకోవాలని సిర్పూర్ పేపర్ మిల్లు యాజమాన్యం నిర్ణయించిందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జయచందర్, శానిటరి ఇన్స్‌పెక్టర్ బి. శ్రీనివాస్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ ఇ. ప్రనీల్‌కుమార్, డిఎంసి మోతీరాం, ఏడీఎంసీ ఉషా, సిఈఈ బృందం వినిల్ అశోక్, తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కాగజ్‌నగర్ పట్టణంలో పేపర్ మిల్లు సైకిల్ స్టాంటట్ దగ్గర పేపర్ మిల్లు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంచి వితరణ యంత్రంను సోమవారం మిల్లు ప్రతినిధి తుమ్మ రమేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రనిల్‌కుమార్, మధుసూదన్, పద్మారావు, శ్రీనివాస్, పర్యావరణ పరిరక్షణ కేంద్ర సంస్థ ప్రతినిధులు వినీల్, అశోక్, సుశీల, తదితరులు పాల్గొన్నారు.

# సిర్పూర్ (టి) ఎస్ఐ దీకొండ రమేష్‌కు ఉత్తమ అవార్డు



**సిర్పూర్ (టి), ప్రభాతవార్త :** దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన సురక్ష దివాస్ కార్యక్రమంలో జిల్లా ఎస్పి సురేష్‌కుమార్ ఐపీఎస్, జిల్లా కలెక్టర్ హేమంత్ సహదేవరావు , జడ్పి చైర్మన్ కోవలక్ష్మి, ఎమ్మెల్యేలు ఆత్రం సక్కు, కోనేరు కోనప్ప, డీఎఫ్ఓ చేతుల మీదుగా సిర్పూర్ (టి) ఎస్ఐ దీకొండ రమేష్ గౌడ్ అవార్డు అందుకున్నారు. గత సంవత్సరంలో వాంకిడి మండలంలో విధులు నిర్వహిస్తున్నప్పుడు ఎస్ఐ దీకొండ రమేష్‌గౌడ్ వాంకిడి మండలంలోని మావోయిస్టు ప్రభావిత గ్రామం టొక్కిగూడలో గుట్టపై జంతువుల కోసం అమర్చిన విద్యుత్ తీగలు తగిలి గాయపడిన మహిళను అర్ధరాత్రి ఆ గ్రామానికి 4 కిలో మీటర్లు నడుచుకూంటు వెళ్లి గుట్టపై నుండి మృతదేహంతో పాటు గాయపడిన ముగ్గురిని కిందికి తీసుకొచ్చారు. సంఘటనా స్థలానికి అంబులెన్స్ కూడా వెళ్లలేని పరిస్థితి ఉండడంతో ఎస్ఐ రమేష్‌గౌడ్ తన సొంత డబ్బులతో ప్రైవేటు వాహనం మాట్లాడి గాయపడిన ముగ్గురిని ఆసిఫాబాద్ ఆసుపత్రికి తరలించారు. అందులో ఒకరికి (రాజక్క) రెండు కళ్లకు తీవ్రంగా గాయం కావడంతో ఆమెను ఎస్ఐ డీకొండ రమేష్ మెరుగైన వైద్యం కోసం ప్రైవేటు వాహనంలో సొంత ఖర్చులతో హైదరాబాద్‌కు తరలించి చికిత్స అందించారు. ఇప్పుడు ఆమే ప్రాణాలతో ఉందంటే ఎస్ఐ రమేష్ చేసిన పెద్ద సాహసం... సహాయంతోనే ప్రబతికి ఉన్నట్లు ఆ గ్రామ ప్రజలు చెప్పుకుంటున్నారు. రియల్ హీరో దీకొండ రమేష్ గౌడ్ సారూ... అంటూ ఇప్పుడు కూడా ప్రజలు అంటున్నారు. ఇలాంటివి ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన ఘనత ఆసిఫాబాద్ జిల్లాలో సిర్పూర్ (టి) ఎస్ఐ దీకొండ రమేష్‌కు దక్కుతుందని పలువురు అభిమానులు అంటున్నారు.

# ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో రెండు గేదెలు మృతి

**తిర్యాణి , ప్రభాతవార్త :**



తిర్యాణి మంలంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల వెనక పంట చేనులో ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి రెండు గేదులు మృతిచెందాయి. ఆదివారం సాయంత్రం భారీగా వీచిన గాలి వర్షానికి విద్యుత్ తీగలు కింద పడిపోగా తిర్యాణి మండల కేంద్రంలోని కీర్తి మహేశ్వర్‌కు చెందిన రెండు గేదెలు ఆ విద్యుత్ తీగలు తగిలి అక్కడికక్కడే మృతిచెందాయి. కాగా వీటి విలువ సుమారు రూ. 1.5 లక్షలు ఉంటుందని పాలు అమ్ముకొని జీవనం సాగించే తమకు ఈ గేదెల మృతితో జీవనోపాది లేకుండా పోయిందని బాధితుడు మహేశ్వర్ ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి తమను ఆదుకోవాలని ఆయన కోరారు.

# పర్యావరణాన్ని రక్షించే బాద్యత ప్రతీ ఒక్కరిపై ఉంది



**ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :** పర్యావరణాన్ని రక్షించే బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని ఆసిఫాబాద్ డిప్యూటీ రేంజ్ అధికారి యోగేష్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని అటవీశాఖ రేంజ్ కార్యాలయం నుండి సబ్‌జైలు వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా డీఆర్ఓ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని రక్షించడంలో ప్రతీ ఒక్కరు పాత్రదారులు కావాలని పిలుపునిచ్చారు. మానవ అవసరాల కోసం ఎప్పుడైతే ప్రకృతిని నాశనం చేయటం ప్రారంభించామో అప్పుడే పతనం ప్రారంభమైందని అన్నారు. చివరకు మానవ మనుగడే ప్రశ్నార్థకం అయ్యే దశకు చేరబోతుందన్నారు. మొక్కలను నాటి వాటిని పెంచే బాద్యత ప్రతీ ఒక్కరు తీసుకోవాలన్నారు. మొక్కల వల్ల కావసలినంత ఆక్సిజన్ లభించడంతో పాటు పర్యావరణ సమతూల్యం సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారులు ప్రవీణ్‌కుమార్, సరోజ, రాణి, సెక్షన్ అధికారులు, బీట్ అధికారులు పాల్గొన్నారు.

# ఊరూరా చెరువుల పండగకు ఏర్పాట్లు చేయాలి



**ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :** ఊరూరా చెరువుల పండగకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని ఎంపీపీ మల్లికార్జున్ సూచించారు. సోమవారం మండలంలోని వట్టివాగు అధికారులతో కలిసి చెరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఈ నెల 7వ తేదీన చెరువుల పండుగను నిర్వహించనున్న నేపథ్యంలో చెరువులను పరిశీలించినట్లు తెలిపారు. చెరువుల ప్రాధాన్యత తెలిసే విధంగా ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చే రైతులకు, ప్రజలకు, ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ గుణవంత్‌రావు, తహీసల్దార్ రాంమోహన్‌రావు, ఎంపిడిఓ శశికళ, ఎంపిఓ ప్రసాద్, సర్పంచ్ దినకర్, అధికారులు పాల్గొన్నారు.

# కెరమెరి మండలంలో బడిబాట కార్యక్రమం



**కెరమెరి, ప్రభాతవార్త :** కెరమెరి మండలంలోని సాంగ్వి గ్రామంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా ఎంపియూపిఎస్ మండల నోడల్ ఆఫీసర్ ఆడే ప్రకాష్ ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి పాఠశాలలో చేరాలని అడ్మిషన్ తీసుకోవాలని చదువుకుంటేనే ఉజ్వ భవిష్యత్తు ఉంటుందని విద్యార్థులను హైస్కూల్ పాఠశాలకు పంపిస్తే మీ విద్యార్థులకు 3 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరం ఉండే విద్యార్థికి రవాణా ఖర్చులకు ప్రతీ నెల 600 రూపాయలు ప్రభుత్వం ఇస్తుందని వారి అకౌంట్‌లో ప్రభుత్వం జమ చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా సాంగ్వి పాఠశాల నుండి 7వ తరగతి పూర్తి చేసుకున్న మోర్లే శ్రీకాంత్‌ని జడ్పిహెచ్ఎస్ కెరమెరి పాఠశాలలో 8వ తరగతిలో చేర్చుకోవడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో చదివితే ఉచిత పుస్తకాలు, ఉచిత బట్టలు, మధ్యాహ్న భోజన పథకం ఉంటుందని తెలిపారు. ఇంగ్లీష్ మీడియం ప్రారంభం అవడంతో ప్రతీ పాఠశాలలో అడ్మిషన్‌లు పెరుగుతున్నాయని అన్నారు. ప్రతీ ఒక్క విద్యార్థి గ్రామంలోనే పాఠశాలలో చేరేటట్లు చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ జయరాం, పాఠశాల సిబ్బంది, జడ్పిఎస్ఎస్ కెరమెరి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆడే ప్రకాష్, జాదవ్ రవీందర్, ప్రశాంత్, విజయ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లన డిమాండ్‌లు పరిష్కరించాలి



**సిర్పూర్ (టి), ప్రభాతవార్త :** సిర్పూర్ (టి) మండలంలోని లోనవెల్లి పీహెచ్‌సిలో సోమ వారం సీఐటియూ నాయకులు కృష్ణమాచారి ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు వైద్యాధికారి కృష్ణవేణికి డిమాండ్‌లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంతో పోలిస్తే ఈ కాలంలో ఆశా వర్కర్లకు పనిభారం విపరీతంగా పెరిగిందని పారితోషికంతో పాటు పారితోషికాలు లేని లేక పనులు ప్రభుత్వం ఆశాలతో చేయిస్తుందని అన్నారు. ప్రతీ రోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సబ్ సెంటర్స్, బస్తీ దవాఖానాల్లో పని చేయాలని ఆశాలకు ప్రభుత్వం చెప్తుందని అన్నారు. ఇంత పనిచేసినా ఆశాలకు కేవలం 9,750 రూపాయలు పారితోషికాలు మాత్రమే ప్రభుత్వం చెల్లిస్తుంనది అన్నారు. పెరిగిన నిత్యావసరాలకు అనుగుణంగా రూ.18 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల మండల కన్వీనర్ కవిత, నాయకులు కేసర, శారద, శాంత, నిర్మల, ఇతర ఆశాలు పాల్గొన్నారు.

# ఘనంగా బోనాల పండగ



**పెంచికల్‌పేట్, ప్రభాతవార్త :** మండలంలోని కర్జెల్లి గ్రామంలో లక్ష్మి దేవాలయంలో సోమవారం ఆ గ్రామస్థులు బోనాల పండుగ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో మహిళలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శివ సత్తుల పూనకాలు, డప్పు వాయిద్యాలు, గురి గొడ్డు ఆటలు పలువురిని ఆకట్టుకున్నాయి. వివిధ గ్రామాల నుండి బోనాలను తిలకించేందుకు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. కాగా మహిళలు, పూజారులు ప్రత్యేక బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి నాయిని భీమయ్య, గ్రామ పెద్దలు, వివిధ గ్రామాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని పరిరక్షిద్దామని ప్రతిజ్ఞ

**జైనూర్, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ తిరుమల విశ్వనాథ్ ఎంపీడీఓ ప్రభుదయ ఆధ్వర్యంలో ఉద్యోగులు పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రభుదయ, సూపరింటెండెంట్ రామ్‌చందర్ సీనియర్ అసిసెనంట్ మోహన్, ఈజీఎస్ ఏపీఓ నగేష్, టెక్నికల్ అసిస్టెంట్ గులాబ్ సింగ్, ఆత్మారామ్, రాజలింగు, బీఆర్ఎస్ నాయకులు మెస్రం అంబాజిరావు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మనువడు ప్రకాష్ అంబేద్కర్ ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రాంలీలా మైదానంలో రానున్నట్లు రమాయి మహిళ మండలి జిల్లా అధ్యక్షురాలు తులజాపూరే శోభాబాయి అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో సభకు సంబంధించిన పోస్టర్లను అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ నాయకులతో కలిసి విడుదల చేశారు. ఈసందర్భంగా తులజాపూరే శోభాబాయి మాట్లాడారు.బడుగు, బలహీనవర్గాల హక్కుల సాధించుటకు రాజ్యాంగాన్ని రక్షించడానికి బహుజనులను ఏకతాటిపై తేవడానికి ఈ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు సోన్ కాంబ్లే మనోహర్, ఉపాధ్యక్షుడు పవార్ శివాజీ, ప్రధాన కార్యదర్శి వాగ్మారే కాంరాజ్, కోశాధికారి సునీల్, రమాయి మహిళ మండలి సభ్యులు సులోచన జబాడే, లలిత ఖిల్లారే, రమబాయి కాంబ్లీ, అనిత కాంబ్లే దళిత సంఘం నాయకులు మస్కే రాజవర్ధన్, దిలీప్ మోరే, లక్ష్మణ్ కాంబ్లే, శివాజీ వావల్కర్ ప్రశాంత్ వాఘ్మారే పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

**- మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కోరెంగా గాంగాధి**

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



మానవ మనుగడకు ఆధారమైన ప్రకృతిని, పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ చేయాలని సర్పంచ్ కొరెంగ గాందారి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫారెస్ట్ ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీలో పాల్గొన్నారు. అనంతర ఫారెస్ట్ కార్యాలయం ఎదుట అధికారులతో కలిసి మొక్కను నాటారు.అనంతరం సర్పంచ్ కోరెంగ గాంధారి మాట్లాడారు. మానవ మునగడకు పర్యావరణ ఎంతో అవసరమని, పర్యావరణం బాగుంటూనే అందరం బాగుంటామని తెలిపారు.ఈకార్యక్రమంలో ఫారెస్ట్ రేంజర్ ఆఫీసర్ పి. సంతోష్, జీవ వైవిద్య మండలి జిల్లా కో ఆర్డినేటర్ సోన్ కాంబ్లే గోపినాథ్, డీఆర్ఓ విజయనంద్‌రెడ్డి, ఎఫ్ఎస్ఓ రాజేందర్, నర్సయ్య, పంచాయతీ కార్యదర్శి సంజీవరావు, మాజీ సర్పంచ్ సుంకటరావు, సిబ్బంది జోందలే సంజీవ్ పాల్గొన్నారు.

## ఇంద్రవెల్లిలో విజయవంతగా జరిగిన అప్లికేషన్ భరో కార్యక్రమం

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దళిత బంధు ప్రతి దళితుని హక్కు అనే నినాదంతో జరిగిన అప్లికేషన్ భరో కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈసందర్భంగా ఏఐసీసీ రీసెర్చ్ డిపార్ట్మెంట్ రాష్ట్ర కో ఆర్డినేటర్ వినోద్ నాయక్ మాట్లాడారు. దళిత బంధు ప్రతి దళితుని హక్కు అని, ఇంద్రవెల్లి మండలంలోని అర్హులైన ప్రతి దళిత కటుంబకి దళిత బంధు వర్తింపజేయాలని, అని స్థానిక తహసీల్దార్‌కి అప్లికేషన్ నింపి ఇవ్వడం జరిగిందన్నారు. రాబోయే బడ్జెట్ సమావేశంలో ఇచ్చే దళిత బంధు యూనిట్లని ఈ అప్లికేషన్ నింపిన వాళ్లకి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతకు ముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో ప్రారంభమైన తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా కొనసాగింది. ఈకార్యక్రమం దళితులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఎల్‌డీఎంఆర్‌సీ నియోజక వర్గ కో ఆర్డినేటర్ మల్లెపూ సత్యనారాయణ, ఖానాపూర్ నియోజక వర్గం కాంగ్రెస్ నాయకులు పెందోర్ ప్రభాకర్; పూర్కే బాపురావు, సునీల్ జాదవ్ పాల్గొన్నారు.



## జైనథ్ మండల బీసీ సంఘం కన్వీనర్‌గా పిడుగు స్వామి

జైనథ్, ప్రభాతవార్త:



జైనథ్ మండల కేంద్రంలో యాదవ సంఘంలో జైనథ్ మండల బీసీ సంఘం కన్వీనర్‌గా పిడుగు స్వామి యాదవ్ కో కన్వీనర్‌గా కొంద్ర రాజు ఎన్నుకోవడం జరిగింది. ఈకార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చిక్కాల దత్తు, కలల శ్రీనివాస్, ఇజిల్లా ఉద్యోగుల సంఘం కన్వీనర్ కో కన్వీనర్లు జక్కుల శ్రీనివాస్, నల్ల నవీన్ యాదవ్, జిల్లా బీసీ సంఘం నాయకులు కాసర్ల శ్రీనివాస్ దొడ అశోక్, కామన్ విఠల్, వెంకట్ యాదవ్, యువరాజు, రమేశ్ బాబు యువరాజు, అశోక్, వివిధ, బీసీ కుల సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బీసీలందరూ పాల్గొన్నారు.

## గిరిజన సమస్యలు త్వరగా పరిష్కరించాలి

**- ఐటీడీఏ డీడీ డాక్టర్ దిలీప్‌కుమార్**

ఉట్నూర్, ప్రభాతవార్త:



గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలని డీడీ దిలీప్‌కుమార్ అన్నారు. సోమవారం ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన గిరిజన ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలంటూ అర్జీలను సమర్పించారు. ఆదిలాబాద్ మండలం పిప్పలాధరి గ్రామానికి చెందిన ఆత్రం అయ్యు, జంగు ఆర్ఓఎఫ్ఆర్ పట్టా మంజూరు చేయాలని, ఉట్నూర్ మండలం హనుమాన్ నగర్ చెందిన చట్ల మమత ఏదైనా ఉద్యోగం ఇప్పించాలని దరఖాస్తులు సమర్పించారు. సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈప్రజావాణిలో ఏపీఓ, జనరల్ కనక భీంరావు, ఏపీఓ పీవీటీజీ ఆత్రం భాస్కర్, ఏఓ రాంబాబు, జేడీఎం నాగభూషణ, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ మనోహర్, డీపీఓ ప్రవీణ్, మేనేజర్ లింగు ఐటీడీఏ అధికారులు పాల్గొన్నారు.

## జనం మెచ్చిన జనహృదయనేత దుర్గం శేఖర్

ఉట్నూర్, ప్రభాతవార్త:

జనం మెచ్చిన జన హృదయ నేత దుర్గం శేఖర్ దుర్గం ట్రస్ట్ చైర్మన్‌క జన్మదిన శుభాకాంక్షులు తెలిపిన ఆర్టీఐ 2005 ఉట్నూర్ మండల ప్రెసిడెంట్ బాబా శ్యామ్ టైగర్ చౌహన్, పూర్ణ చందర్ యువసేన ఉట్నూర్ సభ్యులు షేక్ సోయల్, పులిమడుగు గ్రామ యూత్ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతూ దళిత పేద ప్రజలక ఎప్పుడ ప్రజల మధ్య ఉంటూ కులం, మతం, తేడాలేకుండా అందరికీ ఒక ధైర్యంగా ఉంటూ ప్రజలకు సేవ అందిస్తున్న దుర్గం శేఖర్ జన్మదిన శుభాకాంక్షలు సోమవారం ఆదిలాబాద్‌లో తెలపడం జరిగింది.

## బాధిత కుటుంబానికి పరామర్శ

ఉట్నూర్, ప్రభాతవార్త:

ఆదివారం రాత్రి ఉట్నూర్ మండల కేంద్రం నుంచి తన స్వగ్రామం హస్నాపూర్‌కు ద్విచక్ర వాహనంపై వెళ్తూ ప్రమాదవశాత్తు కింద పడిన శ్రీ జాదవ్ మోహన్ నాయక్ ఎంపీటీసీ హస్నాపూర్ వారి చేతికి గాయాలయ్యాయి. ఈవిషయం తెలిసిన వెంటనే మహమ్మద ముజీబ్‌ఖాన్, మాజీ కోఆప్షన్ మెంబర్ ఉట్నూర్ శౌకత్ అలీ వారి నివాసంకు వెళ్లి పరామర్శించారు. బుక్యా జాన్సన్ నాయక్ ఖానాపూర్ నియోజక వర్గం డైనమిక్ లీడర్‌తో చరవాణి ద్వారా ఎంపీటీసీ మోహన్ నాయక్‌ని పరామర్శించి ధైర్యం చెప్పి ఏమైనా ఇబ్బందులు ఉంటే అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

# ఆదిలాబాద్ వార్త

**మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్**

## ఔట్ సోర్స్ ఉద్యోగుల సేవా కార్యక్రమాలు అభినందనీయం

**- మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



తొమ్మిది సంవత్సరాల అనతి కాలంలోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో గణనీయమైన మార్పు సాధించిందని, ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో దేశంలోనే అగ్రగామిగా నిలుస్తోందని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని రిమ్ ఆడిటోరియంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని రిమ్స్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా పలువురు ఉద్యోగులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈకార్యక్రమంలో రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, సూపరింటెండెంట్ అశోక్, దుర్గం ట్రస్టు చైర్మన్ దుర్గం శేఖర్ పాల్గొన్నారు.

## ప్రకృతి వనరులను సంరక్షించాలి

**- ఐటీడీఏ ఉట్నూర్ ప్రాజెక్టు ఉద్యాన అధికారి డాక్టర్ గుడిమల్ల సందీప్‌కుమార్**

ఉట్నూర్, ప్రభాతవార్త:



ప్రకృతి ప్రసాదించిన వనరులను నిత్యం సంరక్షించాలని, కలుషితం లేని గాలి, నీరు, భూమిని భావితరాలకు అందించడానికి అందరూ కలిసి నడవాలని ఐటీడీఏ ఉట్నూర్ ప్రాజెక్ట ఉద్యాన అధికారి గుడిమల్ల సందీప్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉట్నూర్ మండలంలోని తుకారం నగర్‌లో సీపీఎఫ్ వారు ఏర్పాటు చేసిన రైతు అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని రైతులనుద్దేశించి మాట్లాడారు.అనంతరం గ్రామంలో మొక్కలు నాటారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రేనుకాబాయి, సీపీఎఫ్ ప్రతినిధులు సత్యనారాయణ, రవి, మంగ, న్యాను, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

ఉట్నూర్, ప్రభాతవార్త:

ఉట్నూర్ మండలంలోని హస్నాపూర్ సబ్ మార్కెట్ యార్డులో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఎమ్మెల్యే రేఖా శ్యామ్‌నాయక్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడారు. జొన్న పంటను ప్రభుత్వ మద్దతు ధర క్వింటాలుకి రూ.2970 చొప్పున కొనుగోలు చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# ఆయుధ ఉత్పత్తుల వ్యాపార ప్రయోజనాల కోసమే ఉక్రెయిన్, రష్యా యుద్ధం

నర్సంపేట, జూన్ 5, ప్రభాతవార్త

ఆయుధ ఉత్పత్తుల వ్యాపార ప్రయోజనాల కోసమే ఉక్రేయిస్, రష్యా యుద్ధమని, సామ్రాజ్యవాదం ఉన్నంతకాలం ప్రపంచంలో అశాంతి అలజడులు ఉంటాయని యంసిపిఐయు జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్ అన్నారు. సోమవారం యంసిపిఐయు తెలంగాణ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలు జూన్ 4, 5, 6వ తేదిలలో వరంగల్ జిల్లా నర్సంపేట(అర్షనపల్లి, రాజేశ్వరరావునగర్) వాసవి కళ్యాణమండం (పనికెల లింగయ్య హాల్‌లో) జరుగుతున్న సందర్భంగా రెండవ రోజు రాష్ట్ర ప్లీనరి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో అమెరికా నాయకత్వంలోని నాటో కూటమి ఆయుధ ఉత్పత్తుల అమ్మకాలను చేస్తూ వనరుల సమీకరణకు చేసిన కుట్రలో భాగంగా ఉక్రెయిన్‌ను తమ గుప్పిట్లో పెట్టుకొని రష్యాపై కుయుక్తులు చేస్తూ దిగిన యుద్ధపు చర్యల వలన ప్రపంచ ప్రజలు అనేక నష్టాలు చవి




చూశామన్నారు. శ్రీలంకా, పాకిస్థాన్‌లో ఇంకా అనేక దేశాలలో ఆర్థిక నష్టం పెద్ద ఎత్తున జరిగి సంక్షోభం కొట్టుమిట్లాడుతుందన్నారు. దేశంలో బిజెపి పాలన విధానాల పరిపాలనలో అనేక వైఫల్యాలు కొట్టి వచ్చినట్లు కనబడుతుందన్నారు. వ్యవసాయ రంగంలో సమ్మెలు, పోరాటాలు, కార్మిక రంగంలో సమ్మెలు, పోరాటాలు, విద్యార్థి, యువజన, మహిళా అనేక రంగాలలో భద్రత కరువైందని చివరికి సైనిక రంగంలో సేన్యం నియామకంలో కూడా ప్రైవేటు విధానం, కాంట్రాక్టు విధానం ప్రవేశపెట్టింది. పార్లమెంట్ నూతన భవన ప్రారంభంలో రాష్ట్రపతికి ఆహ్వానం పంపకుండా మోదినే ప్రజాస్వామ్య పార్లమెంట్ కించపరిచే విధంగా, దిగజార్చే విధంగా మనువాద అశాస్త్రీయ, పద్ధతులు అవలంభించే విధానాల వలన భారత రాజ్యాంగంను కూడా నిర్వీర్యం చేసే కుట్ర మోది పాలనలో జరుగుతుందని ఈ రకంగా దేశంలో రాజకీయ వైఫల్యాలను పూర్తి చేయుటకు ప్రత్యామ్నయ రాజకీయ వేదికలు లేకపోవడం వల్ల బిజెపి నాకు ఎదురు లేదని ప్రజలపై ప్రజా ఉద్యమంపై జరుగుతున్నాయి. వీటికి వ్యతిరేకంగా కమ్యూనిస్టు, వామపక్ష బహుజన శక్తులు ఐక్యం కావాలని అందుకు ఎంసిపిఐయు, ఆర్ఎంపిఐ పార్టీలు కలిసి కమ్యూనిస్టు కోఆర్డినేషన్ కమిటీ(సీసీసీ) గా ఏర్పడి బలమైన ప్రజా ఉద్యమ నిర్మాణం చేపట్టాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో హెన్‌రెడ్డిహంసారెడ్డి, వనం సుధాకర్, కుసుంబ బాబురావు, వసుకుల సైదక్క, పార్టీ ఆంధ్రప్రదేష్ రాష్ట్ర కార్యదర్శి కాటం నాగభూషణం, పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వల్లెపు ఉపేందర్‌రెడ్డి, గోనె కుమారస్వామి, పెద్దారపు రమేష్, వస్కుల మట్టయ్య, వరికుప్పల వెంకన్న, ఎస్‌కే నజీర్, వితుకారాం నాయక్, కన్నం వెంకన్న, కర్ర రాజిరెడ్డి, నీల రవీందర్, వంగాల రాగసుధ, జబ్బర్‌నాయక్, కర్రోళ్ల శ్రీనివాస్, మల్లేష్, నాగెల్లి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## విజయ్ పాహిల్వాన్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు ప్రధానం



రెబ్బెన, ప్రభాతవార్త :

రెబ్బెన మండలం జక్కులపల్లి గ్రామంలో బఈనెల 3వ తేదీ నుండి ప్రారంభమైన టోర్నమెంట్ సోమవారం ముసిగింది. తుదిపోరులో జక్కులపల్లి రాకర్స్‌తో వెంకటపూర్ లయన్స్ తలపడగా చివరకు ఉత్కంఠగా సారిగా మ్యాచ్‌లో వెంకటాపూర్ లయన్స్ విజేతగా నిలిచింది. విజేతలకు మొదటి బహుమతి రూ. 20,016, వెంకటపూర్ లయన్స్‌కి రెండో బహుమతి రూ. 10,016 జక్కుల పల్లి రాకర్స్‌కి ఉప సర్పంచ్ స్వప్ప తిరుపతి, మాజీ సర్పంచ్ మేడీ భీమేష్ నగదుతో పాటు ట్రోఫీ, మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పల్లె రాజేశ్వర్‌రావు, దాగం బుచ్చయ్య, ఉట్నూరి మల్లేష్ చారి, గ్రామ పెద్దలు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత

### -ఫారెస్టు డివిజనల్ అధికారి ఎన్.జోగేందర్

గోవిందరావుపేట, ప్రభాతవార్త :

పర్యావరణ పరిరక్షణ మన అందరి బాద్యత అని ములుగు జిల్లా ఫారెస్టు డివిజనల్ అఫీసర్ ఎన్.జోగేందర్ అన్నారు. సోమవారం మండలంలో పసరాలో రేంజ్ అధికారి మాధవిశీతల్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పసరా నుండి లక్నవరం చెరువు వరకు అటవీ వాఖ అధికారలు సైకిల్ మోటార్ ర్యాలీ నిర్వహించి పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన స్లోగన్స్ ఇచ్చారు. అనంతరం లక్నవరం పర్యాటక కేంద్రంలో విస్తృతంగా పడి ఉన్న ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలను ఏరుతూ పర్యావరణంపై తమ బాధ్యతను గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా ఫారెస్టు డివిజనల్ అధికారి ఎన్.జోగేందర్ హాజరై మాట్లాడుతూ .. రోజురోజుకు పెరిగిపోతున్న కాలుష్యాన్ని నియంత్రించడం కోసం పర్యావరణాన్ని కాపాడుకోవడం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాల్సిన అవసరం ఆసన్నమైందని అన్నారు. మనం పర్యావరణం పట్ల బాధ్యతతో వ్యవహరించినట్లయితే ముందు తరాల వారికి భవిష్యత్తు కష్టాలు తప్పవని హెచ్చరించారు. ముందు సమాజానికి మనం పర్యావరణం పట్ల బాధ్యతల నేరవేర్చినట్లయితే కొంతమేర కాపాడిన వాళ్ళం అవుతామని అన్నారు. ఇప్పటికైన ప్రతి ఒక్కరూ పర్యావరణం పట్ల బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజర్ డీ.శోభన్, ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్‌లు పీ.గౌతమి, ఎం.వేణుగోపాల్, బీట్ ఆఫీసర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలి



దుగ్గొండి, జూన్ 5, ప్రభాతవార్త

బడి ఈడు పిల్లలను బడి మానేసిన పిల్లలను బడిలో చేర్పించాలని ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్ ఆధ్వర్యంలో సోమవారం మైసంపల్లి, ముద్దునూరు, స్వామిరావుపల్లె, జాఫర్‌పల్లి గ్రామాల్లో బడిబాట కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో చదువుకుంటే ఉచిత విద్య, మధ్యాహ్న భోజనం రవాణా సౌకర్యం ఉపకార వేతనం ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఎల్ఇడి టివీల ద్వారా విద్యార్థులకు భోదించడం జరుగుతుందన్నారు. చదువుల్లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ద ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేవిధంగా పాటుపడాలన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రావుల దేవేందర్, వెంకన్న, మహేష్, సంధ్యారాణి కాగా మండలంలోని తిమ్మంపేట నారాయణతండా గ్రామాల్లో ప్రభుత్వ పాటశాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు పెంచాల స్వామి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకొని విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలను భలోపేతం చేసేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రులు నిరంతరం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజు, రాజేష్, సౌజన్య, కల్పన, ప్రకాష్, అహ్మద్, ఐలయ్యలు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ డీ ఒకరు మృతి

నర్సంపేట, జూన్ 5, ప్రభాతవార్త

మండలంలోని ముత్తోజిపేట టోల్‌గేట్ వద్ద ఆగిఉన్న ట్రాక్టర్‌ను టీవలర్ డీకొట్టడంతో ఒకరు అక్కడికక్కడే మృతిచెందగా మరొకరు పరిస్థితి విషమంగా ఉంది. నల్లబెల్లి మండలం మేడపల్లి గ్రామానికి చెందిన తోట కుమారస్వామి తన భార్య రమనీలతో నర్సంపేటకు వచ్చి మేడపెల్లి గ్రామానికి పోతుండగా ఈ సంఘటన చోటుచేసుకుంది. కుమారస్వామి అక్కడికక్కడే మృతిచెందగా అతని భార్యను ఆసుపత్రికి తరళించారు. సంఘటన స్థలాన్ని స్థానిక సిఐ పులి రమేష్‌గౌడ్, ఎస్ఐ సురేష్‌లు సందర్శించారు.

## బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలి


నర్సంపేట, జూన్ 5, ప్రభాతవార్త

బడిఈడు పిల్లలను బడిలో చేర్పించి వారి అభ్యున్నతికి పాటుపడాలని స్థానిక అంగన్‌వాడి టీచర్ నల్లా భారతి అన్నారు. సోమవారం ఐసీడీఎస్ నర్సంపేట ప్రాజెక్టు పరిధి, నర్సంపేట పట్టణంలోని నర్సంపేట అంగన్వాడీ కేంద్రంలో శాఖా పరంగా ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం అంగన్వాడీ- బడిబాట, కిశోర బాలికలకు చిరు ధాన్యాలపై అవగాహన కార్యక్రమం, గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాలుగా నడిపిస్తూ కిశోర బాలికల నుండి మొదట గర్భిణీ స్త్రీగా నమోదు చేసుకొని బిడ్డ పుట్టిన ఆరు సంవత్సరముల వరకు సేవలు అందిస్తున్నామని ఈ సేవలు అందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ గౌసియ, ఆయా సునీత, తహరీం, చిందం శ్రావణి, రవ్వ శ్వేత, అలుసేరి అనుపమ, శంకేషి అనిత, ఏఎల్ఎంఎస్‌సీ సభ్యురాలు గడ్డం భవాని, ఆర్‌పి రజిత, మున్సిపల్ జవాన్, రమేష్, శైలజ, షబానా, బానోతు బేబి, రాణి, మౌనిక, ప్రమీల, హైమ, రున్వాల్, దివ్య, నాగజ్యోతి, తల్లులు కిషోరబాలికలు, పిల్లలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు చెక్కుల పంపిణి

చెన్నారావుపేట, జూన్ 5, ప్రభాతవార్త

మండలంలోని పలు గ్రామాల్లో బాదిత కుటుంబాలకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు సోమవారం చెక్కుల పంపిణి చేశారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సుమారు 12మంది బాదితులు తమ యొక్క ఆరోగ్య, ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. ఇందుకు గాను ఒక్కొక్కరి పేరా రూపాయలు రెండు లక్షల 80వేల చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుండె మల్లయ్య, అనుముల కుమారస్వామి, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎండి రఫి, నాయకులు బద్దునాయక్, శ్రీధర్‌రెడ్డి, కందకట్ల సాంబయ్య, లాలు తదితరులు ఉన్నారు.



## నాటిన ప్రతీ మొక్కను రక్షించాలి

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :



నాటిన ప్రతీ మొక్కను రక్షించే బాధ్యత ప్రతి ఒక్కరి తీసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎఫ్ వి రమేష్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కోర్టు ఆవరణలో జాతీయ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కోర్టు ఆవరణలో న్యావాదులు, సిబ్బందితో కలిసి పలు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా తమ వంతు బాధ్యతగా ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి ఉమామహేశ్వరి, ఆసిఫాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సతీస్‌బాబు, ఏవో రత్నం, న్యాయవాదులు సురేష్, నరహరి, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ కులస్తుల ఐక్యతకు తమవంతు కృషి

చెన్నారావుపేట, జూన్ 5, ప్రభాతవార్త

ముదిరాజ్ కులస్తుల ఐక్యతకు తమవంతు కృషి ఎల్లప్పుడు ఉంటుందని తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు హంస విజయరామరాజు అన్నారు. ఈ మేరకు మండల కేంద్రం చెన్నారావుపేటలో సోమవారం విలేకరులతో మాట్లాడుతూ తరతరాలుగా ముదిరాజ్‌లు కులవృత్తిని నమ్ముకొని జీవిస్తున్నారన్నారు. అలాంటి వారు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతామన్నారు. అలాగే అందరి సహకారంతో సంఘం అభివృద్ధికి పాటుపడుతామన్నారు. వీరితో పాటే ముదిరాజ్‌లకు ప్రభుత్వం నుండి వచ్చే ప్రోత్సహ పథకాలు, సహకారాన్ని అందేలా చూస్తామన్నారు. అలాగే ముదిరాజ్ ముద్దుబిడ్డ శాసన మండలి వైస్ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ ప్రత్యేక చొరవతో సమస్యలను నివేదిస్తామన్నారు. సమస్యలు పరిష్కారం అయ్యేలా చూస్తామన్నారు.

## ఎంపీటీసీ మృతిపట్ల జడ్పీవైస్ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి సంతాపం

ఏటూరునాగారం రూరల్, ప్రభాతవార్త ::

సోమవారం ఎండాయి ఎంపీటీసీ మల్లెల ధనలక్ష్మి కరెంటు షాక్‌తో మృతిచెందడం చాలా దురదృష్టకరమని ములుగు జిల్లా పరిషత్ వైస్ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. వారి హఠాన్మరణం పార్టీకి తీరని లోటని, వారి మృతి పట్ల వారిక కుటుంబానికి ప్రగాఢ సంతాపం ప్రకటించారు. వారిపవిత్ర ఆత్మక శాంతి కలగాలని ఆ దేవుణ్ణి ప్రారంభించారు.

# అంబరాన్ని అంటిన సింగరేణి సంబరాలు

మందమర్రి, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా సోమవారం సింగరేణి సంబరాలు కార్యక్రమాన్ని స్థానిక మందమర్రి ఏరియాలో సింగరేణి హైస్కూల్ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చెన్నూర్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బాల్క సుమన్, డైరుక్టర్ ఫైనానన్స అండ్ పా బలరాం, మందమర్రి ఏరియా జియం మోహన్ రెడ్డి హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మొదటగా మందమర్రి జియం కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగింది. సోమవారం ప్రపంచ పర్యావరన దినోత్సవాన్ని పురస్కరించుకొని పర్యావరణ ప్రతిజ్ఞ జియ ఆఫిస్ సిబ్బందిచే చేయించారు. తదుపరి మందమర్రి ఏరియా సి.ఈ.ఆర్ క్లబ్ నుండి పోతరాజుల విన్యాసాలతో బతుకమ్మ కోలాటాల ఆటపాటలతో ఘనంగా సింగరేణి ప్రగతి ర్యాలీని నిర్వహించారు. అనంతరం సింగరేణి హైస్కూల్ మైదానంలో జాతీయ జెండా ఆవిష్కరించి తెలంగాణ అమరుల స్థూపానికి నివాళులు అర్పించారు. ఆ తర్వాత సింగరేణిలో సాధించిన అద్భుత ప్రగతి ఫోటో ఎగ్జిబిషన్, ప్రారంభించిన తర్వాత ఎంవిటిసి ఆర్.టి మెడికల్, సింగరేణి సేవలను, తెలంగాణ రుచులు, స్టాల్స్‌ను వారు ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే బాల్క సుమన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తొమ్మిది సంవత్సరాలలో సింగరేణి ఎంతో అభివృద్ధి చెందిందని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ రావు చొరవతో కారుణ్య నియామకాల ద్వారా యువతకు ఉద్యోగాలు లభించాయని వారు అన్నారు. సింగరేణి డైరెక్టర్ బలరాం మాట్లాడుతూ ఈ తొమ్మిది సంవత్సరాలలో సింగరేణి గణనీయంగా అభివృద్ధి చెందిందని సింగరేణిలో 11 కొత్త గనులను ఏర్పాటు చేసుకున్నామని, అలాగే ఎస్.టి.పి ద్వారా సింగరేణి స్వయంగా కరెంటును ఉత్పత్తి చేస్తుందని, అలాగే సోలార్ విద్యుత్ ఉత్పత్తిలో కూడా సింగరేణి ప్రవేశించి 300 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నామని ఇలాగే నిర్దేశించిన లక్ష్యాన్ని చేరువ కావడానికి ఉద్యోగులు అధికారులు సమన్వయంతో పనిచేయాలని వారు అన్నారు. అనంతరం సింగరేణి ప్రగతిని వివరిస్తూ ప్రచు రించిన పుస్తకాన్ని వారు ఆవిష్క రించారు. అనంతరం ఉత్తమ ఉద్యోగులగా ఎంపికైన



ఐదుగురు ఉద్యోగులను సత్కరించారు. కారుణ్య నియామకాల ద్వారా ఎంపికైన 20 మందికి నియామక పత్రాలను వారు అంద జేశారు. అనంతరం సింగరేణి ఏర్పాటు చేసి సాంస్కృతిక కార్య క్రమాలు పలువరుని అలరిచాయి. తెలంగాణ రాష్ట్ర ఆవిరనఆభవ దినోత్సవం సందర్భంగా ఆటపాటలలో గెలుపొందిన మహిళలకు బహుమతులు అంజేశారు. అలాగే ఉత్తమ ఉదోనయగులకు, ఉత్తమ పర్యావరణహితమైన గృహాలకు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్, జెడ్పీ చైర్‌పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి, టీబిజికెఎస్ వైస్ ప్రెసిడెంట్ మేడిపల్లి సంపత్, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, మందమర్రి సేవ అధ్యక్షురాలు యశోద మోహన్ రెడ్డి, బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జియం జాన్ ఆనంద్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్, సిఎంవోఏఐ ప్రెసిడెంట్ పార్వతి రాజిరెడ్డి, సిఐటియు బ్రాంచ్ సెక్రటరీ వెంకటస్వామి, బిఎంఎస్ ఏరియా సెక్రటరి ప్రదీప్ కుమార్, సివిల్ సిబ్బంది ఆర్‌ఆర్‌టి సిబ్బంది, ఎంవిటి సిబ్బంది, ఎస్ అండ్ పిసిసి, అన్ని గనులు డిపారట్టమెంట్లు, పర్సనల్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది అధికారులు, ఉద్యోగులు, యూనియన్ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## తెలంగాణ బీసీ జాగృతి మంచిర్యాల పట్టణ కమిటీ కార్యవర్గం నియామకం

మంచిర్యాల, ప్రభాతవార్త



మంచిర్యాల పట్టణంలో జరిగిన తెలంగాణ బీసీ జాగృతి పట్టణ కమిటీ సమావేశంలో తెలంగాణ బీసీ జాగృతి పట్టణ కార్యవర్గన్ని నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ జాగృతి జిల్లా అధ్యక్షులు నరెడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా బీసీ వాదాన్ని వార్డు స్థాయి వరకు తీసుకెళ్లాలని బీసీల సమస్యలపై నిరంతం ప్రజల్లో ఉండాలని బీసీ సమస్యల పట్ల ఎప్పటికప్పుడు ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్తూ బీసీ సమస్యలపై నిరంతరం పోరాడాలని బీసీ వాదాన్ని బలంగా వినిపించాలని కోరారు. ఈ సమావేశంలో బీసీ జాగృతి మంచిర్యాల పట్టణ వర్కింగ్ ప్రెఇసడెంట్‌గా పోట్టాల మల్లేష్, ప్రధాన కార్యదర్శులుగా బొటిశెట్టి లక్ష్మణ్, జక్కం రాజు, కోశాధికారిగా సల్ల విజయ్ కుమార్, ఉపాధ్యక్షులుగా చింతల మల్లేష్, బియ్యాల సత్తయ్య, పెద్దపల్లి సూరన్న, హిమ్మత్ సింగ్, మెంత్యాల సంతోష్, బిట్రగుంట రాంబాబు, పట్టణ కార్యదర్శులుగా వెన్నంపల్లి రవి, బద్ది శ్రీను, అక్కెనపల్లి మధు, జక్కం రవీందర్, సహాయ కార్యదర్శులుగా గుమ్ముల శ్రీను, నులిగొండ శ్రీనివాస్, ఎంబడి కిషన్, గడ్డం సుధాకర్, సంయుక్త కార్యదర్శులుగా బి.శ్రీధర్, రాజు, నిండుగోరి సంతోష్ కుమార్, రంగు అశోక్, కార్యనిర్వహక కార్యదర్శిగా వైద్య రవి, కుడుక మోహన్, ప్రచార కార్యదర్శిగా కోటూరి కిరణ్, కీర్తి రవి, కార్యవర్గ సభ్యులుగా రామగిరి సత్తయ్య, బూర్ల జ్ఞాని, గుమ్ముల సుదర్శన్, భాగ్యలక్ష్మణ్, గుర్రం కనకరాజులను నియమించడం జరిగిందని తెలంగాణ బీసీ జాగృతి పట్టణ అధ్యఓఉలు వైద్య భాస్కర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ జాగృతి బీసీ సీనియర్ నాయకులు కారుకూరి లక్ష్మణ్, ఏదునూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల కయిక

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త

తవక్కల్ పాఠశాలలో 20052006వ సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు వేరు వేరు ప్రాంతాల్లో స్థిరపడి 17 సంవత్సరాల తర్వాత ఆదివారం రోజున ఫంక్షన్ హాల్ వేదికగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విద్యను బోధించిన గురువులను ఆహ్వానించి వారికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం చదువుకున్న రోజులను గుర్తు చేసుకున్నారు.

## ప్రజావాణి సమస్యల పరిష్కారం దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు

**... జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :



ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షుణంగా పరిశీలించి సమస్యల పరిష్కారం దిశగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఆర్‌డిఓ రాజేశ్వర్‌తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. కెరమెరి మండలం కొత్తగూడ గ్రామానికి చెందని పెందూర్ రాముతనకు పుట్టుక నుండి కళ్లు కనపడవని, తనకు పెన్షన్ మంజూరు చేయాలని దరఖాస్తు అందజేశారు. కౌటాల మండలం కన్నెపల్లి గ్రామానికి చెందిన చారి రుక్మాబాయి తనకు గ్రామ శివారులో భూమి ఉందని, వేరొకరు అక్రమంగా పట్టా చేయించుకున్నారని ఈ విషయమై విచారించి న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాగజ్‌నగర్‌లోని ఎస్‌టి బాలుర ఉచిత గృహంలో పొరుగు సేవల పద్దతిన పనిచేస్తున్నారని, గత సంవత్సర కాలంగా వేతనం అందలేదని, మంజూరు చేసి ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కెరమెరి మండల కేంద్రానికి చెందని రాథోడ్ గోపి తన దరఖాస్తులో కెరమెరి గ్రామ శివారులోని ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని కొందరు అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్నారని, ఈ విషయమై విచారించి ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. అదే విధంగా జిల్లాలోని ఆయా మండలాలకు చెందిన అర్జీదారులు ఆయా సమస్యలపై అర్జీలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన దరఖాస్తులను పరిష్కారం దిశగా సంబంధిత అధికారుల సమన్వయంతో కృషిచేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సంక్షేమ నిధి పథకంలో చేరుదాం

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సభ్యుల సంక్షేమం కోసం ప్రారంభించిన కుటుంబ సంక్షేమ నిధి పథకంలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో చేరాలని టీఎస్‌యూటీఎఫ్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ. స్వామి, వి అశోక్‌లు పిలుపునిచ్చారు. ఆదిలాబాద్ పట్టణంలోని సంఘ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా ఆఫీసు బేరర్ల సమావేశం సందర్భంగా వారు మాట్లాడారు. ఈ సమావేశంలో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎ. వెంకట్, జిల్లా ఉపాధ్యక్షులు టి. సూర్యకుమార్, కోశాధికారి కిష్టన్న, రాష్ట్ర టకమిటీ సభ్యులు సి.లక్ష్మణ్‌రావ్ పాల్గొన్నారు.

## ఘనంగా పర్యావరణ దినోత్సవం

నేరడిగొండ, ప్రభాతవార్త:




మండల కేంద్రంలోని కుంటల గ్రామంలో పర్యావరణ దినోత్సవాన్ని సిరిచెల్మ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వహాబ్ ఆధ్వర్యంలో పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పర్యావరణ దినోత్సవ సందర్భంగా కుంటాల జలపాతం వద్ద ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్ తొలగించడం జరిగింది. ఈకార్యక్రమంలో సిరిచెల్మ డీఆర్ఓ అమర్‌సింగ్, కుంటాల సెక్షన్ ఆఫీసర్, వసంత్‌కుమార్, ఎఫ్‌బీఓలు సచిన్ సందీప్, సంతోష్ పాల్గొన్నారు.

## విద్యుత్ విజయోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

బోథ్, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10వ సంవత్సరంలో అడుగుపెట్టిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం బోథ్ మండల కేంద్రంలోని సాయి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విద్యుత్ విజయోత్సవాల్లో శాసన సభ్యులు రాథోడ్ బాపురావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఎమ్మెల్యేకి విద్యుత్ శాఖ అధికారులు ఘన స్వాగతం పలికారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించి తెలంగాణ అమరవీరులకు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో కరెంట్ కోతలు, ట్రాన్స్‌ఫార్మర్లు పేలడాలు, కరెంటట్ లేక రైతు నష్టాలు ఉండేవని, నేడు తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత రైతులందరికి 24 గంటల నాణ్యమైన ఉచిత కరెంట్ అందజేసి రైతును రాజు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దే అన్నారు. ఈకార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ వికాష్ మహతో ఆయా మండలాల ఎంపీపీలు, సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.